1969లో ప్రత్యేకాంధ్ర సదస్సు ఎక్కడ నిర్వహించారు?

మార్చి 26 తరువాయి

9. కింది వాటిలో సరైనది గుర్తించండి.
- నిశ్చితం (ఎ) – మల్లి చెన్నారెడ్డి జూన్ 17న 'తెలంగాణ మహిళా దినం' నిర్వహించాలని పిలుపునిచ్చాడు
- కారణం (ఆర్) – 1969, జూన్ 18న ఢిల్లీలో జరుగుతున్న 'కాంగ్రెస్ జాతీయ వర్గ సమావేశం ఎజెండాలో' తెలంగాణ అంశంపై చర్చ ఉండటంతో మల్లి చెన్నారెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని ఉధ్రుతం చేయాలని భావించారు

ఎ) (ఎ), (ఆర్) సత్యం, (ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) సత్యం, (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, కానీ (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, కానీ (ఆర్) సత్యం

జవాబు : ఎ

వివరణ : జూన్ 18న ఢిల్లీలో జరుగుతున్న 'కాంగ్రెస్ జాతీయవర్గ సమావేశం' ఎజెండాలో తెలంగాణ అంశంపై చర్చ ఉండటంతో మల్లి చెన్నారెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని ఉధ్రుతం చేయాలని, జూన్ 16న తెలంగాణ బంద్‌తో పాటు, జూన్ 17న తెలంగాణ మహిళా రోజు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

10. కింది వాక్యం ఎవరి గురించి ప్రస్తావించారు?
- 1969లో తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన మొదటి వ్యక్తిగా చరిత్రలో పేరు సంపాదించారు.
- 'తెలంగాణ సాధన సమితి'లో సభ్యునిగా కొనసాగారు. మండల్ కమిషన్ సిఫారసులను రాజీవ్ గాంధీ వ్యతిరేకించినందుకు కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకున్నారు. తుది శ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారు. 2012, సెప్టెంబర్ 21న నివాసంలో ఈయన కన్నుమూశారు.

ఎ) కొండా వెంకట రెడ్డి
బి) టీ అంజయ్య
సి) వందేమాతరం రామచంద్రరావు
డి) కొండా లక్ష్మణ్ బాపూజీ **జవాబు : డి**

వివరణ : కొండాలక్ష్మణ్ బాపూజీ (1915-2012)
- ఈయన 1915, సెప్టెంబర్ 27న ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో జన్మించారు. ఈయన నివాసాన్ని జలదృశ్యం అంటారు. ఈయన భారత స్వాతంత్ర్య సమరయోధుడు. 1931 లో మహాత్మాగాంధీని కలిశారు. గాంధీజీ ప్రభావంతో 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. నిజాంకు, 1969లో తెలంగాణ కోసం మంత్రిపదవికి రాజీనామా చేసిన మొదటి వ్యక్తిగా చరిత్రలో పేరు సంపాదించారు. తెలంగాణ సాధన సమితిలో సభ్యునిగా కొనసాగారు. మండల్ కమిషన్ సిఫారసులను రాజీవ్ గాంధీ వ్యతిరేకించినందుకు బాపూజీ కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకున్నారు. బాపూజీ తుదిశ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారు. 2012, సెప్టెంబర్ 21న జలదృశ్యంలో కన్నుమూశారు.

11. కింది వాక్యాలను పరిశీలించండి.
1. సదాశివపేట పోలీసు కాల్పులకు నిరసనగా 1969, మార్చి 4న తెలంగాణ బంద్‌కు మల్లికార్జున్ పిలుపునిచ్చారు
2. 1969, మార్చి 4న తెలంగాణ కోసం జరిగిన తొలిబంద్ ఇదే

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది

సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

జవాబు : డి

వివరణ :

తెలంగాణ తొలిబంద్ :
- సదాశివపేట పోలీస్ కాల్పులకు నిరసనగా 1969, మార్చి 3న తెలంగాణ బంద్‌కు మల్లి కార్జున్ పిలుపునిచ్చారు. తెలంగాణ కోసం జరిగిన తొలి బంద్ ఇదే. మల్లికార్జున్ సారథ్యంలో విద్యార్థులు అన్ని జిల్లాల్లో తిరిగి మరికొంత మంది విద్యార్థులను సమీకరించారు. బంద్ విజయవంతమైంది.
- తెలంగాణ శాసనసభలో కదలిక వచ్చింది. మార్చి 15లోగా తెలంగాణ రక్షణలను అమలు చేయకపోతే అసెంబ్లీలో సహాయ నిరాకరణ చేయగలమని 52 మంది తెలంగాణ శాసనసభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మార్చి 7న సుప్రీంకోర్టు ముల్కీ నిబంధనల అమలుపై ఇంతకుముందు తనిచ్చిన స్టే ఉత్తర్వులను ధ్రువీకరిస్తూ ఆ స్టేను ఎత్తివేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ రిట్‌ను తిరస్కరించింది.
- తదుపరి విచారణను 17కు వాయిదా వేస్తూ సూపర్ న్యూమరీ పోస్టులను సృష్టించడాన్ని కూడా నిలిపివేసింది.

12. కింది వారిలో తెలంగాణ పరిరక్షణల కమిటీ సభ్యులు కానివారు ఎవరు?
1. మహదేవ్ సంఘ్
2. సలావుద్దీన్ ఓవైసీ
3. ఇ.వి. పద్మనాభన్
4. సంతపురి రఘువీరరావు
5. ఆర్.విఠల్ రావు 6. మదన్ మోహన్

ఎ. 1, 5, 6 బి. 2, 4, 6
సి. 3, 4, 6 డి. 5, 6

జవాబు : డి

వివరణ :

తెలంగాణ పరిరక్షణల కమిటీ :
- జనవరి 13న నగరంలోని పుర ప్రముఖులం దరూ కలిసి 'తెలంగాణ పరిరక్షణల కమిటీ'ని స్థాపించారు
- ఈ కమిటీ చైర్మన్ – కాటం లక్ష్మీనారాయణ

సభ్యులు :
1. మహదేవ్ సంఘ్ (సోషలిస్ట్ పార్టీ)
2. సలావుద్దీన్ ఒవైసీ (మజ్లిస్)
3. ఇ.వి. పద్మనాభన్ (కార్పొరేటర్)
4. సంతపురి రఘువీరరావు (వకీల్)
5. జాఫర్ హుస్సేన్
6. ఎన్ మాధవరావు మొదలైన వారు
- ఈ కమిటీ విద్యార్థుల ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతును తెలిపింది
- జీవో నం.36లోని ఆదేశాలను అమలుపరిచే బాధ్యతను రెవెన్యూ బోర్డు సభ్యులైన ఐజే నాయుడు (ఐఏఎస్), ఆర్. విఠల్‌రావు (ఐఏఎస్) పర్యవేక్షిస్తారు. ఈ ఆదేశాలు సక్రమంగా అమలయ్యేలా చూసే బాధ్యత వీరిది.

13. కింది వాక్యాలను పరిశీలించండి.
1. విద్యార్థి నేత మల్లికార్జున్ తొలిసారి 'క్విట్ తెలంగాణ' నినాదాన్ని ఇచ్చాడు
2. విద్యార్థి నేత శ్రీధర్ రెడ్డి ప్రసంగిస్తూ 'ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు విద్యార్థులు విత్తనాలు నాటారని, ఈ విత్తనాలను మొలకెత్తింపజేసి, చిగురింపజేసి, ఫలవంతం చేయాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజల మీద ఉంది' అన్నారు.

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

జవాబు : డి

వివరణ : 1969, ఏప్రిల్ 9లోగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని సదస్సు తీర్మానించింది. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలని తీర్మానించారు. అంతేకాదు విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాలను ఈ సదస్సు ఖండించింది. తెలంగాణ ప్రాంత మంత్రులు ప్రజాప్రతినిధుల మీద ప్రజలకు విశ్వాసం పోయిందని తీర్మానంలో స్పష్టం చేశారు. ఈ సదస్సులో విద్యార్థి నేత శ్రీధర్‌రెడ్డి తొలిసారి 'క్విట్ తెలంగాణ' నినాదాన్ని ఇచ్చాడు. నగర అడ్వకేట్ జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక తెలంగాణకు శాయశక్తులా కృషి చేస్తానని వేలాది మంది విద్యార్థులతో కింది విధంగా ప్రతిజ్ఞ చేయించారు.
- 'వీరగడ్డ తెలంగాణ పుత్రులమైన మేము బానిస బంధాలను ఛేదించడం ద్వారా తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తిని సముచిత స్థానాన్ని సాధించడానికి సర్వస్వాన్ని త్యాగం చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం.' ఈ సదస్సులో విద్యార్థి నేత మల్లికార్జున్ ప్రసంగిస్తూ 'ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు విద్యార్థులు విత్తనాలు నాటారని, ఈ విత్తనాలను మొలకెత్తింపజేసి, చిగురింపజేసి, ఫలవంతం చేయాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలమీద ఉంది' అన్నారు.

14. 1969 తెలంగాణ ఉద్యమ కాలంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎవరు?
ఎ. మర్రి చెన్నారెడ్డి
బి. జలగం వెంగళరావు
సి. కాసు బ్రహ్మానందరెడ్డి
డి. పీవీ నరసింహారావు **జవాబు : సి**

వివరణ :

కాసు బ్రహ్మానందరెడ్డి
- ముఖ్యమంత్రి పదవీకాలం : ఏకీకృత ఆంధ్ర ముఖ్యమంత్రిగా 1964, ఫిబ్రవరి 29 నుంచి 1971, సెప్టెంబర్ 30 వరకు పనిచేశారు
- ఇతర పదవులు : 1977, జూన్ 3న భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు
- జన్మ స్థలం – గుంటూరు జిల్లా, బ్రిటిష్ ఇండియాలోని టూబాడు గ్రామం
- విశేష కృషి- హైదరాబాద్ చుట్టూ పారిశ్రామిక మౌలిక వసతుల సృష్టికి ఆయన గుర్తింపు పొందారు

మర్రి చెన్నారెడ్డి
- ముఖ్యమంత్రి పదవీ కాలం : 1978-1980, 1989-1990 వరకు

జలగం వెంగళరావు
- **ముఖ్యమంత్రి పదవీ కాలం :** 1973, డిసెంబర్ 10 – 1978, మార్చి 5
- **పుట్టిన ఊరు :** ఖమ్మం జిల్లా, బయ్యన్న గూడెం గ్రామం
- **పార్టీ :** భారత జాతీయ కాంగ్రెస్‌లో ప్రధానంగా పనిచేశారు

పీవీ నరసింహారావు
- **పదవి :** 1991 నుంచి 1996 వరకు భారత 9వ ప్రధానమంత్రిగా పనిచేశారు
- **ప్రముఖత :** భారత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛా, ప్రైవేటీకరణ, గ్లోబలైజేషన్ సంస్కరణలను అందించారు.
- అత్యంత మేధావి, చరిత్రాత్మక రాజకీయ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు.
- **వృత్తి :** న్యాయవాది, రాజకీయవేత్త

15. కింది వాక్యాలను పరిశీలించండి.
1. 1969, జూలై 5న నడింపల్లి నర్సింహారావు అధ్యక్షతన గుంటూరులో ప్రత్యేకాంధ్ర సదస్సు నిర్వహించారు

గ్రూప్స్ ప్రత్యేకం

తెలంగాణ ఉద్యమ చరిత్ర

2. ఈ సమావేశానికి తెలంగాణ ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, నాయకురాలు సదాలక్ష్మి తమ మద్దతును ప్రకటించారు

పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 2 సరైనది బి) 1 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

జవాబు : సి

వివరణ :
- 1969, జూలై 5న నడింపల్లి నర్సింహారావు అధ్యక్షతన గుంటూరులో ప్రత్యేకాంధ్ర సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో నర్సింహారావు మాట్లాడుతూ 'ప్రత్యేకాంధ్ర, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాలు ఏర్పడితే ఇరు ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని, దీని వల్ల దేశ సమైక్యతకు ఎలాంటి భంగం కలగదు' అని ప్రకటించాడు.
- అదే విధంగా స్వతంత్ర పార్టీ నాయకుడు ఎన్ విజయరాజ కుమార్ మాట్లాడుతూ 'పెద్దమనుషుల ఒప్పందం అమలు విఫలమయ్యిందని ముల్కీ నిబంధనలు సరిగా అమలు చేయలేదని' ప్రకటించాడు. ఈ సమావేశానికి తెలంగాణ ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, నాయకురాలు సదాలక్ష్మి కూడా తమ మద్దతును ప్రకటించారు.

16. కింది వాటిలో తప్పుగా ఉన్నది గుర్తించండి.
ఎ) పోటీ తెలంగాణ ప్రజా సమితిని శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేశాడు
బి) తెలంగాణ మృతవీరుల దినం మే 17న జరుపుకొన్నారు
సి) ప్రధాని ఇందిరాగాంధీ 1969, జూన్ 4న హైదరాబాద్‌కు వచ్చారు
డి) 1969, జూన్ 8న అబిడ్స్ చౌరస్తాలోని దుర్గా విలాస్ హోటల్లో ప్రేమ్ కిషోర్ చనిపోయాడు.

జవాబు : డి

వివరణ :
- జూన్-5 మధ్య పోలీసు కాల్పుల్లో 30 మంది వరకు మరణించారు.
- మే 31 ఘటనకు నిరసనగా జూన్2న తెలంగాణ అంతటా నిరసన రోజుగా పాటించారు. దాదాపు 12 స్థలాల్లో ఉద్యమకారులపై పోలీసు కాల్పులు జరిగాయి.

ప్రేమ్ కిషోర్ వీరమరణం:
- 1969, జూన్ 2న తెలంగాణ ప్రజాసమితి పిలుపుతో నగరమంతా బంద్ పాటించారు. కానీ అబిడ్స్ చౌరస్తాలో ఉన్న ఆంధ్రావారి దుర్గావిలాస్ హోటల్ మూయలేదు. ఉద్యమకారులు హోటల్ లోపలికి వెళ్లి మూసివేయమంటే ఇరు వర్గాల మధ్య దాడి జరిగింది. ఆ దాడిలో ప్రేమ్ కిషోర్ అనే యువకుడిని కత్తులతో పొడిచి చంపారు. అబిడ్స్ పోస్టాఫీస్ ముందు ఊరేగింపు నిర్వహిస్తున్న బృందంలో చంచు చంద్రమౌళి అనే ఆందోళనకారుడు ఒకరు.

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

విద్య, ఉద్యోగ సమాచారం

యంగ్ ప్రొఫెషనల్స్...

బెల్గావిలోని ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రెడిషనల్ మెడిసిన్‌లో తాత్కాలిక/కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** యంగ్ ప్రొఫెషనల్
- **విభాగాలు:** సైంటిఫిక్, ఐటీ, సివిల్ ఇంజినీరింగ్, అడ్మిన్
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీ:** ఏప్రిల్ 21
- **వెబ్‌సైట్:** www.icmr.gov.in

సీఎస్ఐఆర్-సీఆర్ఆర్ఐలో

సీఎస్ఐఆర్- సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఆర్ఆర్ఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 209
- **పోస్టులు:** జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, జూనియర్ స్టెనోగ్రాఫర్
- **విభాగాలు:** జనరల్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, స్టోర్ అండ్ పర్చేజ్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 21
- **వెబ్‌సైట్:** www.crridom.gov.in

ఏడీఏలో...

ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 137
- **పోస్టులు:** ప్రాజెక్ట్ సైంటిస్ట్ బీ, ప్రాజెక్ట్ సైంటిస్ట్ సీ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 21
- **వెబ్‌సైట్:** https://www.ada.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్,గ్రూప్-డి : ఎకానమి, జనరల్ నాలెడ్జ్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

'ఖాసీ', 'గారో' తెగలు ప్రధానంగా నివసించే రాష్ట్రం?

మార్చి 19 తరువాయి...

14. సునామీ తీవ్ర విధ్వంసాన్ని సృష్టించే ప్రాంతం?
1. సముద్ర అంతర్భాగంలో
2. సముద్ర ఉపరితలంపై
3. తీర ప్రాంతంలో 4. పైవన్నీ

15. భూకంప విపత్తు తీవ్రతను తగ్గించే వ్యూహం?
1. ముందస్తు హెచ్చరిక
2. భవన నిర్మాణ డిజైన్
3. వృక్ష సంపదను పెంచడం
4. జంతు సంపదను పెంచడం

16. భూ కంపాన్ని కొలిచే సాధనం?
1 కార్టోగ్రాఫ్ 2. టెలిగ్రాఫ్
3. సిస్మోగ్రాఫ్ 4. ఇంటర్‌గ్రాఫ్

17. ఒకే ఒకరకమైన తీవ్రత గల భూకంపాలను పొందే ప్రదేశాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
1. హోమ్‌సీస్మల్ రేఖలు
2. ఐసోసీస్మల్ రేఖలు
3. ఐసోథర్మల్ రేఖలు
4. ఐసోక్లినికల్ రేఖలు

18. ఒక సమయంలో భూకంపాలను పొందిన ప్రదేశాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
1. హోమ్‌సీస్మల్ రేఖలు
2. ఐసోథర్మల్ రేఖలు
3. ఐసోసీస్మల్ రేఖలు
4. ఐసోబార్ రేఖలు

19. అగాధ భూకంపాలు ఏర్పడే భూకంప నాభి లోతు?
1. 300 కి.మీ-700 కి.మీ
2. 20.కి.మీ 20 కి.మీ-50 కి.మీ
3. 50. కి.మీ -100 కి.మీ
4. 150 కి.మీ-250 కి.మీ

20. భూమి అంతర్భాగం గురించి తెలుసుకోవడానికి భూకంప తరంగాలను మొదటి సారి అధ్యయనం చేసిన వ్యక్తి?
1.ఇవనో విచ్ 2. మెహరో విచ్
3. జకో విచ్ 4. గోరోవిచ్

21. ద్రవ పదార్థాల గుండా ప్రయాణించలేని భూకంప తరంగాలు?
1. పి-తరంగాలు
2. ఎల్-తరంగాలు
3. ఎస్-తరంగాలు
4. ఎం- తరంగాలు

22. భూకంప తరంగాల్లో ఉపరితల తరంగాలు అని వ్యవహరించబడేవి?
1. పి-తరంగాలు 2. ఎల్-తరంగాలు
3. ఎస్-తరంగాలు 4. ఎం-తరంగాలు

23. నిషా తుఫాన్ ఎప్పుడు సంభవించింది?
1. 2009 2. 2006
3. 2008 4. 2007

24. భూకంపం ఏర్పడే జన్మస్థానాన్ని ఏమంటారు?
1. భూకంపనాభి 2. హైపోసెంటర్
3. 1, 2 4. ఏదీకాదు

25. 1995-2004 మధ్యకాలంలో సంభవించిన అతి ఎక్కువ విపత్తులను ఏ ప్రకృతి వైపరీత్యాలు కలిగించాయి?
1.అగ్నిపర్వతాలు, సునామీలు
2. కరువులు 3. అంటు వ్యాధులు
4. వరదలు

26. భూకంప శక్తి విలువను కొలిచే కొలమానం?
1. మెర్కెలి స్కేల్ 2. రిక్టర్ స్కేల్
3. మార్పు చేయబడిన స్కేల్
4. 1, 2, 3

27. భూకంప తీవ్రతను కొలిచే కొలమానం ?
1. మెర్కెలి స్కేల్
2. మార్పు చేయబడిన మెర్కెలి స్కేల్
3. 1, 2 4. రిక్టర్ స్కేల్

28. ఎల్-తరంగాలను మొదట వర్ణించింది?
1. లార్డ్ మేయో
2. లార్డ్ పెథిక్ లారెన్స్
3. లార్డ్ ర్యాలీ
4. లార్డ్ రిప్పన్

29. భూకంపాలు అధిక నష్టాన్ని కలుగజేసే సమయం ?
1. రాత్రి 2. ఉదయం
3. మధ్యాహ్నం 4. పైవన్నీ

30. భూకంప ప్రభావిత ప్రదేశాల మ్యాప్‌ను తయారు చేసే సంస్థ?
1. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
2. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
3. మెటీరియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
4. జాగ్రఫికల్ సర్వే ఆఫ్ ఇండియా

31. హిమాలయా ప్రాంతాల్లో సంభవించే భూకంపాలను అధ్యయనం చేసే సంస్థ?
1.బెనారస్ యూనివర్సిటీ
2. పంజాబ్ యూనివర్సిటీ
3. రూర్కీ యూనివర్సిటీ
4. చెన్నై యూనివర్సిటీ

32. భూకంపాలు సంభవించవని భావింపబడి 26 మార్చి, 2012న భూకంప సంభవించిన ఖండం ఏది?
1. ఆసియా 2. ఐరోపా
3. ఆస్ట్రేలియా 4. ఉత్తర అమెరికా

33. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ భారత దేశాన్ని ఎన్ని భూకంప జోన్లుగా విభజించింది?
1. 4 2. 5 3. 4 4. 7

34. ఢిల్లీ ఎన్నో భూకంప జోన్‌లో ఉంది?
1. జోన్-2 2. జోన్ -3
3. జోన్-4 4. జోన్-5

35. కొయినా, మహారాష్ట్ర భూకంపం ఎప్పుడు ఏర్పడింది?
1. 1965 2. 1975
3. 1967 4. 1977

36. మహారాష్ట్రలోని లాతూర్‌లో భూకంపం ఎప్పుడు సంభవించింది?
1. 1893 2. 1993
3. 1893 4. 1939

37. గుజరాత్‌లోని భూజ్‌లో భూకంపం ఎప్పుడు సంభించింది?
1. 2002, 26 నవంబర్
2. 2004, 26 జనవరి
3. 26 నవంబర్ 2004
4. 200126 జనవరి

38. సముద్ర గర్భంలోని భూకంపాన్ని ఏమంటారు?
1. తుఫాన్ 2. మెరుపు
3. ఉరుము 4. సునామీ

39. 2011లో భూకంపం కారణంగా అణు ప్రమాదం ఎక్కడ సంభవించింది?
1. పుకుషిమాలోని దైచీ అణుకేంద్రం
2. చెర్నోబిల్ అణుకేంద్రం
3. న్యూమైర్ ఐలాండ్ అణుకేంద్రం
4. నరోరా అణుకేంద్రం

40. నిగరాగ్వాలో 6.2 విలువ గలిగిన భూకంపం ఎప్పుడు సంభవించింది?
1. 1973, డిసెంబర్ 23
2. 1973, నవంబర్ 27
3. 2010, జనవరి 30
4. 1973, ఫిబ్రవరి 17

41. 3,16,6000 మంది మృతి చెంది 7.0 రిక్టర్ స్కేట్ విలువ గలిగిన హైతీ భూకంపం ఎప్పుడు సంభవించెది?
1. 2010, జనవరి 12
2. 2011, జనవరి 22
3. 2011, జనవరి 30
4. 2011, ఫిబ్రవరి 12

42. చిలీలో మే 22, 1960లో సంభవించిన భూకంప విలువ ఎంత?
1. 8.0 2. 7.0
3. 9.5 4. 80.5

43. 2004లో సంభవించిన గ్రేట్ సుమత్రా భూకంప విలువ?
1. 7.0 2. 9.1-9.3
3. 10.3 4. 8.9

44. 4.9 రిక్టర్ స్కేల్ విలువ కలిగిన భూకంపం ఢిల్లీలో ఎప్పుడు సంభవించింది?
1. 2012, ఫిబ్రవరి 5
2. 2023, ఫిబ్రవరి 25
3. 2012, మార్చి 5
4. 2012, జనవరి 5

45. 6.9 విలువ కలిగిన సిక్కిం భూకంపం ఎప్పుడు సంభవించింది?
1. 2011, సెప్టెంబర్ 18
2. 2011, డిసెంబర్ 18
3. 2011, అక్టోబర్ 18
4. 2011, ఆగస్టు 18

సమాధానాలు

14.3	15.2	16.3	17.2
18.1	19.1	20.2	21.3
22.2	23.3	24.3	25.4
26.2	27.3	28.3	29.1
30.1	31.3	32.3	33.1
34.3	35.3	36.2	37.4
38.4	39.1	40.1	41.1
42.2	43.2	44.4	45.1

1. ఆసియా ఖండంలో అతి చిన్న దేశం ఏది?
1) న్యూజిలాండ్ 2) సింగపూర్
3) మాల్దీవులు 4) శ్రీలంక

2. 'ఖాసీ', 'గారో' తెగలు ప్రధానంగా నివసించే రాష్ట్రం?
1) కేరళ 2) మేఘాలయ
3) చోటా నాగపూర్ 4) నాగాలాండ్

3. దక్షిణ భారతంలో అతిపెద్ద/పొడవైన నది ఏది?
1) గోదావరి 2) కావేరి
3) పెన్నా 4) కృష్ణా

4. 'డోంగ్రీ' భాషను మాట్లాడే ప్రాంతాలు?
1) హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ
2) మహారాష్ట్ర, కర్ణాటక
3) జార్ఖండ్, బీహార్
4) అసోం, ఉత్తర పశ్చిమ రాష్ట్రాలు

5. ప్రపంచంలో అత్యంత ఎత్తయిన జలపాతం ఉన్న దేశం?
1) కెనడా 2) బ్రెజిల్
3) వెనెజులా 4) అర్జెంటీనా

6. విస్తీర్ణంలో, జనాభాలో ప్రపంచంలో అతి చిన్న దేశం?
1) తువాలు 2) నౌరు
3) వాటికన్ సిటీ 4) మొనాకో

7. ప్రపంచంలో 60 శాతానికిపైగా సరస్సులు ఉన్న దేశం?
1) చైనా 2) అమెరికా
3) కెనడా 4) ఆస్ట్రేలియా

8. బ్యాంకాక్ ఏ నది ఒడ్డున ఉన్నది?
1) లాస్లాట్రా 2) కాజిల్
3) చావోప్రయ 4) స్ప్రీ

9. పారిస్ ఏ నది ఒడ్డున ఉన్నది?
1) లాస్లాట్రా 2) స్ప్రీ
3) సెయిని 4) నేనా

10. రోమ్ ఏ నది ఒడ్డున ఉన్నది?
1) టాగస్ 2) ఎల్బె
3) టైబర్ 4) స్పార్

11. టోక్యో ఏ నది ఒడ్డున ఉన్నది?
1) డార్లింగ్ 2) పొటామిక్
3) అరకావా 4) వితావా

12. డీజిల్ లోకోమోటివ్స్ తయారు చేసే యూనిట్ ఎక్కడ ఉంది?
1) చిత్తరంజన్ 2) వారణాసి
3) భోపాల్ 4) జంషెడ్‌పూర్

13. తారాపూర్ ఉన్న రాష్ట్రం ఏది?
1) తమిళనాడు 2) పశ్చిమబెంగాల్
3) ఉత్తరప్రదేశ్ 4) మహారాష్ట్ర

14. ఏ జిల్లా నుంచి స్వర్ణముఖి నది ఉద్భవించింది?
1) నెల్లూరు 2) కర్నూలు
3) చిత్తూరు 4) అనంతపురం

15. మౌంట్ ఎవరెస్ట్ ఎత్తు ఎంత?
1) 6127 మీటర్లు
2) 8848 మీటర్లు
3) 6512 మీటర్లు
4) 7672 మీటర్లు

16. ఇథియోపియా పాత పేరు?
1) కంపూచియా
2) అబీసీనియా
3) పర్షియా
4) బెచు అవాలాండ్

17. కృష్ణా, గోదావరి నదుల డెల్టా మధ్య ఉన్న సరస్సు?
1) పులికాట్ సరస్సు
2) కొల్లేరు సరస్సు
3) రామప్ప సరస్సు
4) హంసల సరస్సు

18. ఏ జల సంధి ద్వారా యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్ దేశాలు కలపబడుతున్నాయి?
1) డేవిస్ 2) డెన్మార్క్
3) డోవర్ 4) జిబ్రాల్టర్

19. ఓంగె జాతి ప్రజలు ఏ కేంద్రపాలిత ప్రాంతంలో నివసిస్తున్నారు?
1) అండమాన్, నికోబార్ దీవులు
2) దాద్ర నగర్ హవేలి
3) డామన్ డయ్యూ
4) లక్షద్వీపులు

20. అత్యధిక నీటి పరివాహక ప్రాంతాన్ని కలిగి ఉన్న నదీతీరం?
1) గంగా 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) గోదావరి

21. 'గార్లాండ్ కెనాల్ ప్రాజెక్టు' ఏ ప్రాంతాల్లోని నదులను కలుపుతుంది?
1) తూర్పు, పశ్చిమ భారతదేశాన్ని
2) ఉత్తర, దక్షిణ భారతదేశాన్ని
3) ఉత్తర భారతదేశం
4) దక్షిణ భారతదేశం

22. ఆసియాలో ప్రఖ్యాతి గాంచి, ఉత్తర తీరం అత్యధిక విలువైన రాగి నిధులతో సమృద్ధిగా ఉండి, 'సి' ఆకారంలో కనిపిస్తున్న సరస్సు ఏది?
1) బల్‌ఖాష్ సరస్సు (కజకిస్థాన్)
2) బైకాల్ సరస్సు (రష్యా)
3) టోన్‌లిస్ సరస్సు (కాంబోడియా)
4) యురేమియ సరస్సు (ఇరాన్)

23. పనామా కాల్వ ఏ రెండు మహా సముద్రాలను కలుపుతుంది?
1) అట్లాంటిక్, పసిఫిక్
2) అట్లాంటిక్, ఎర్ర సముద్రం
3) అట్లాంటిక్, మధ్యధరా
4) ఎర్ర సముద్రం, పసిఫిక్

24. యూఎస్ఏలోని ఫిలడెల్ఫియా పట్టణం ఏ నది ఒడ్డున ఉంది?
1) డెలావేరి 2) హడ్సన్
3) టైబర్ 4) డార్లింగ్

గ్రూప్-డి, హైకోర్టు పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్

సమాధానాలు

1. 2	2. 2	3. 1	4. 1
5. 3	6. 3	7. 3	8. 3
9. 3	10. 3	11. 3	12. 2
13. 4	14. 3	15. 2	16. 2
17. 2	18. 3	19. 1	20. 1
21. 1	22. 1	23. 1	24. 1

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్